# అనుయుక్తాలకి అనుబంధం

## EXTRACT FROM SRI SARVARAYA DHARMIKA VIDYA TRUST, KAKINADA – 533001 PUBLICATINON – SRIMADANDHRA BHAGAVATHAMU, DASAM SKANDHA PRATHAMA BHAGAMU –BY PALAPARTHI NAGESVARA SASTRI

## శ్రీ పాలపర్తి నాగేశ్వర శాస్త్రుల చేత వ్రాయబడి – శ్రీ సర్వారాయ ధార్మిక విద్యా సంస్థ, కాకినాడ – 533001 వారి చేత ప్రచురింపబడిన శ్రీమదాంధ్ర భాగవతము ప్రథమ భాగము లోని నకలు.

## స్త్రీల జాతాదులు

౧౩౭౪.—ఉ॥ జాతియుఁ గాలముం గళయు * సత్త్వము దేశము భావచేష్టలున్
ధాతువుఁ బ్రాయమున్ గుణముఁ * దద్దశయున్ హృదయంబుఁ జూడ్కియున్
బ్రీతివిశేషముం దెలిసి * పెక్కువిధంబులఁ దొయ్యలిన్మనో
జాత సుఖంబులం దనిపె * శౌరి వధూహృదయాపహారియై.

టీ॥ శౌరి = కృష్ణుఁడు. జాతియున్ = ఆకుబ్జయొక్క జాతిని. (స్త్రీజాతులు నాలుగు — పద్మిని, శంఖిని, చిత్తిని, హస్తిని)

పద్మినీజాతి లక్షణము.

ఉ॥ తెల్లని చీరలున్ విరులుఁ దివ్యాదనంబుల మెచ్చు వెంద్రుకల్ । నల్లన మోవియెఱ్ఱనకనత్కనకద్యుతి మేనుగన్నులు । త్ఫుల్ల సరోజరోచులు మృదుధ్వని కంఠము పాణిపద్మముల్ । పల్లవ కాంతులాననము పద్మము పద్మిని జాతికిమ్మహిన్.

సీ॥ రాజీవగంధిని రాకేందుబింబాస్య నీలోత్పలశ్యామ నిర్మలాంగి । సద్గుణచారిత్ర సత్యవ్రతాచార తరుణకురంగాబ్జ ధవళనేత్ర । పాటలాధరరక్త పల్లవమృదుపాణి గానవిద్యాలోల దానవిభవ । కీరభాషిణి మణిహారవిభూషిత సదమదావళయాన మధురభోజి । నీరు జలజంబు వాసనమారుకేళి । నాలుగవజామునకుఁ దేలుఁగేళినితరుఁ । జిత్తగింపదు పాంచాలుఁ జెందఁగోరు । విమలవస్త్రంబుపద్మిని వేడ్కఁగట్టు.

సీ॥ తామరమొగ్గచందమున మెత్తనిమేను జలజగంధము రతిజలము దనువు । మాలూరఫలముల నణఁపించు పాలిండ్లు గొలుకులకింపైన కలికిచూపు । తిలప్రసూనముల వన్నెఁ దెగడించు నాసిక గురువిప్రపూజనా పరత నియమ । చంపక కువలయచ్ఛాయ గల్గిన మేను సబ్జపత్రముఁ బోలు నతను గృహము । హంసగమనంబుఁ గడుసన్నమైన నడుము । మంజుభాషిణి శుచి లఘు మధురభోజి । తెల్లచీరలపైఁ జాలవేడ్కగలదు । మానవతి పద్మినీభామ మదనసీమ.

ఉ॥ మేలఁపుఁజూపు మిక్కిలిరమించును గొంకక ప్రేమతోడుతన్ । గిలుకొనంగఁ గన్నులు మొగుడ్చు నవస్థల సారెసారెకున్ । నాలయమాను గూటువులయందును వేడుక ప్రస్తుతించుఁ బా । న్చాలుని గూడుఁ బద్మినియు నాలవజామున మోహనాకృతిన్.

శంఖినీజాతి లక్షణము.

చ॥ నడుము కృశంబు నిన్ని జఘనంబు కుచంబులు గట్టి వెంద్రుకల్ । డుదలుకన్నులా మెఱుఁగు నిక్కులు గాఢగు నంతభోజనం । బదరఁ బ్రియంబుఁ గోపము రయంబునఁ జూపును గొంచెమైన నే । ర్పు విను రక్తపుష్పపటరాగిణి శంఖినిగా నెఱుంగుమీ.

సీ॥ పలమును బొడవునై బలిసిన దేహంబు నడుగులు నిడుదలత్యంత కుపిత । బలురక్తవస్త్రపుష్పంబుల నాశించు నంటిన నధర మందంద యదరు । మదనగేహమున రోమములు దట్టంబులు రతిజీవనంబు కారంబు వలచు । సంయోగమున కామజలమల్పబిందువుల్ జిలుగునఖక్షతములు ఘటించు । నధికమును గొంచెమును గాని యట్టిదుడుపు । వెచ్చనగు మేను గొండెంబు వినుచునుండు । గార్దభస్వర పైత్యంబు గలదు మిగుల । శంఖినీభామ కుటిల వాచాల సీమ.

సీ॥ అన్నవయగు నడుమను వైనయధరంబు గొండెంబునకుఁ జొక్కుఁ గోపగుణము । గొంచెపుఁ జూపును గుమ్మపుడొద్దనరాదు మృదుభాషణంబును మేనునునుపు । నున్నగేస్తనభాగ ముత్పలదళనేత్ర కాఠిన్యపదపద్మ కంబుకంఠి । లాలితభ్రూయుగ నీలాళికచభార మదనకేళికిని సమ్మధితచిత్త । ప్రియరసంబును గారంబు పెంపుతావి । కేల్పుపట్టిన వెక్కి సైరింపఁగను నినమ్ము । నీలివన్నెలచీరలు లీలఁగట్టు । శంఖినీభామ గనుసల్ప నరకతోనే.

ఉ॥ కొంకక కూడునంగమును గోప్యము చేయును వింతవాటుకున్ । జంకెన చూపు గోఁగిటను జాలఁగనుండును నాథు సేంతకున్ । శంకలకుబ్బు మీఁది రతిసల్పును భద్రశశాంకులోడఁ దా । సంకువఁ జూపు శంఖిని ప్రియోక్తుల మూఁడవ జామునందునన్.

చిత్రిణీజాతి లక్షణము.

సీ॥ నడుముసన్నము మంచినడుపు మానపుచూపు జనుదోయి పెలుఁదులు చాలఘనము । తెగుపిక్కలొత్తు మొక్కించుక యధికంబు దేనియకంపు రతిద్రవంబు । మూఁడు రేఖలు కంఠమునఁ జకోరపుపల్కు నృత్తగీతాదుల నేర్పు పెద్ద । పొడవు వట్రువజాలు పూరంబు మెత్తన యల్పరోమములు పంచాస్త్రగృహము । బాహ్యసంభోగరతియుఁ జాపలపుఁజూపు । పులుసు నిష్టంబు మధ్యంబు భోజనంబు । వన్నెచీరలుగట్టు భావంబు మృదువు । చిత్రిణీభామ వరనేత్ర చిత్రసీమ.

CONT. . . . . . . . .

సీ॥ కలికిచూపులుచూచుఁ గమ్మపూఁతలుపూయుఁ జెక్కువన్నెలు వెట్టుఁ బ్రియముపడును। గుటిలాలకంబులు గోపమెన్నఁడు లేదు చౌసీతి గతిఁ గూడుఁ జతుర రతులఁ । ద్రిమ్మట కోర్చును శైక శైక మోహించుఁ దమక మెన్నక నవ్వుఁదగుల దెచట। వలపు దెలియక విటువలచుఁ దేని య కంపు నాటుపాటలకరుగు నల్పభోజి। వింత జనులకుఁ జైకొను వెల్లగాదు। ప్రౌఢరతికేళి మనసిచ్చి పల్లవించుఁ । జిత్రిణియనంగఁ దంగేటి చెట్టు జున్ను। రూపవరులైన విటులకు రూఢి మెఱయ.

చ॥ కడుఁ దెగఁజాపు కాళ్లు విటు గైకొని యెత్తిపిఱుందుకూటువల్। జడబడుఁ గ్రిందుమీఁదువడి దాఁకుఁదొడల్ ఇఱికించుసారెకున్। ముడి వడితానె పైకొనును ముచ్చటలోపలఁ దట్టుఁదొల్తజా। మడుగును గూచి మారుని రహస్యము గోరును జిత్రి జెంతయున్.

ఉ॥ అన్నువయైన కానుకుటిలాలకహస్తములు చెన్నుమిఱంగా। వన్నెలు పెట్టు పచ్చమరువంబును బూయుఁగ నేర్చు నెయ్యెడన్ । గన్నులనార్చుఁ గూటమిని గాఁకకునోర్వదు నేర్పు సేఁతలన్ । దిన్నని మాటలాడుఁ గడుఁ ద్రిమ్మరుఁ జిత్రిణి చిత్తమిక్రియన్.

హస్తినీజాతి లక్షణము.

సీ॥ నడుమ నేరదువంకపొడవునుగల వ్రేళ్లుగల పాదయుగళంబుగళ ముకుఱుచ। కపిలవర్ణంబైన కబగీభరము క్రూరచేష్టలు వలమైన చిఱుత యొడలు । కరిమదగంధంబు స్మరగేహతనువులఁ గటుక పాయామ లధి కంపు గుదుపు। విపులోష్ఠకఠినదుర్వృత్తులకుఁ గడుఁ గూర్చు గద్గదస్వరమా చిక్కనిమనంబు। మీఁదిరోమంబులల్పంబుమిగులలోతు। వెడదమదనుండు జరియించువీడుపట్టు। గాఢసంయోగమునఁ గాని గరఁగ దెందు। హస్తినీ భామయుగ్రతరాంతసీమ.

సీ॥ కనకకుంభస్తనికచద్వయము గబ్బ మాత్రంబు గలిగుండుమనసు లేఁత। నిటలభాగము మిట్టు నెఱి వెండ్రుకలు గావు కటియూరువులు వ్రేఁగు గలిగియుండుఁ। గానుకుక్షియు దొడ్డు కాయంబు చిక్కన పలుకులమ్మృదు తీతి పట్టువడదు । గమనించ నేరదు కన్నులు వెడదలు కంఠంబు లెస్సన కపటిగాదు । బిరుసురతికేళిఁ బ్రియునితోఁ బ్రియముగలదు। మదనజల మునఁదగుఁగరిమదముతావి । తొగరు చీరలు గట్టును బిగువు చెడదు। మగుదహస్తినిమన్మథు మొదటిశరము.

ఉ॥ అంగముఁదాచు మోహము రహస్యము చేయను గూటునందు సా। రంగమరీతి గొల్పు విటరాజును సొంపుగఁ జూచు దత్తకా । లింగన మిచ్చుఁ గోక లగలింపను రెండవ జాములోన దా । సంగమ మిచ్చు మెచ్చును నిజంబుగ హస్తినికాంత యుక్తులన్.

చ॥ తొడలును జన్నులోష్ఠములు దొడ్డులు కన్నులు గాళ్లు చేతులున్। వెడఁదలు బాహుజంఘలును వెండ్రుకలున్ గుఱుచౌ లలాటమున్। పొడవౌడలున్ వెడల్పుకడుపున్ గుదుపున్ పదుపున్ ఘనంబుదాఁ। జిడిముడిపాటునుం దొగరుచీరలు హస్తినికొప్పు నెంతయున్.

క॥ కేకిగతి నడచు శంఖిని। ప్రాకటముగ హంసగతిని బద్మిని నడచున్। వేకరిభంగిని హస్తిని । చేకొని కుక్కుటము భంగిఁ జిత్తిని నడచున్.

క॥ మున్నాకుమిగులు శంఖిని। సన్నతముగఁ బోకమిగులు సతి హస్తినిదా। సున్నంబుమిగులుఁ జిత్తిని। యున్నియు సమకూలమగును నిలఁ బద్మినికిన్.

అని గుణపతాకమునందున్నదిగనుక స్త్రీజాతుల నిట్లు తెలిసికొనునది.

*కాలమున్ = సురతమునకు ప్రియమయిన వేళయును—చ॥ ముదము దలిర్పఁ జిత్తినికిఁ మొందరిఁ జాముగఁ గూడఁజాలస। మ్మదమొనరించు హస్తిని క్రమంబున రెండవ జామునందు నిం। పొదవఁ దృతీయ యామమున భోగము శంఖినికంతఁ బద్మినీ। ముదితకు నంత్యయామమున మోహముఁ జేయు నహర్నిశంబునున్. లేక దినములును. తే॥ విదియ పంచమి షష్ఠియుఁ జవితి దశమి । యష్టమిని ద్వాదశిని గవయంగ వలయుఁ జిత్రిణికిఁ బ్రియము మఱియు హస్తినికిఁ బ్రియము। తదియపున్నమ నవమి సప్తములఁ గవయ. తే॥ శశిని పాడ్యమి నాఁటిదివసమున భూత। తిథిని శంఖిని రమియింపఁ దివియ మేలు। గానవల్లభు లెఱిఁగి యీ క్రమము దెలిసి। సంగమొనరింపుఁ డిఁక కూడు జాడవినుఁడు. *కళయున్ = కళను—కళాస్థానము అనుట. మ॥ వెను వ్రేలంబదగుల్భజాను కటి నాభీభాగ బాహాంతర। స్తనకక్షంబులఁ గర్ణ గండగ దనాసావత్స ఫాలోత్తమాం । గనిరూపంబుల నెక్కుడిగ్గఁగ యంగా శుక్ల కృష్ణంబులన్। దనమున్మన్మథుఁ డంగనాజనములం దేలించువాఁ డాదియై. తా॥ కళ బొటన వ్రేలు కాలు మడిమ పిక్క తొడ పిఱుఁదు బొడ్డు భుజము స్తనము చంక చెవి చెక్కిలి పల్లు ముక్కు ఱొమ్ము ముఖము తల ఈ స్థానముల యందు స్త్రీలకు శుక్లపక్షమున నెడమదిక్కుగా నెక్కి కృష్ణపక్షమందు కుడిదిక్కుగా దిగును.

సీ॥ అంగుష్ఠముఖమున్నరకాలియందును మడిమను మోఁకాలి ముడూసు నందు । మరునింట నాభియందురమునఁ జంటను గక్షభాగంబున గండమునను। జెక్కునధరానఁ జెలువారు తెప్పల నుదుటశిరంబున మదనుఁ డెలమి । శుక్లపక్షమునందు సుదతులకెల్లను బ్రథమాదితిథులను బలము లెక్కి। వామభాగంబునందుండి వలపటికిని। బోవు బహుళంబునందును బురుషులకును । వామభాగంబునకుడిగ్గు వరుసతోడ। వెలఁదులకుఁ బతులకును గళల్విడుపట్టు. తా॥ బొటనవ్రేలికొనఅరకాలు మడిమ మోఁకాలిచిప్ప భగము బొడ్డు ఱొమ్ము స్తనము చంక కంఠము చెక్కు పెదవి తెప్ప నుదురు తల ఈ స్థానములయందు స్త్రీలకు కళ శుక్లపక్ష పాడ్యమి మొదలుగా నెడమదిక్కున నెక్కి కుడిదిక్కున దిగును. పురుషులకు కృష్ణపక్షమునందు పాడ్యమి మొదలుగా కుడిదిక్కున నెక్కి యెడమదిక్కున దిగును. సీ॥ అమవసఁ బాడ్యమి నంగుష్ఠమునను౦డు విదియ పాదంబుల వెలసియుండుఁ । దదియ గుల్భమునందుఁ దగఁ జౌతి తొడ నుండుఁ బంచమిఁ గటియందుఁ బరఁగియుండు । షష్ఠి నాభిని నుండు సప్తమి నురమున నష్టమిఁ గుచమునఁ నమరియుండు। నవమిఁ గక్షములందు నయమెక్కు దశమిని గంఠమూలంబునఁ గలిగియుండుఁ। బదునొకంటఁ జెక్కుఁ బదిరెంటనధరంబుఁ । బదియుమూఁట గన్నుఁ బదియు నాల్గు। దినములందు నుదురు దవిరి పున్నమనాఁడు। తలకు నెక్కుడిగ్గుఁ గళలటండ్రు.

*సత్వమున్ = బలమును—అనఁగా, దేవ మనుజ నాగ యక్ష గంధర్వ పిశాచ వాయస వానర గార్దభ కూర్మ పర్యటన సత్వములను.

దేవసత్వ మనుజసత్వ లక్షణములు.

మత్తకోకిల॥ సురభిశుచిశరీరమున్ విశుద్ధవక్త్రకాంతియున్ । గురుజనైక మైత్రిగల్గుకొమ్మ దేవసత్వయౌ। సరళహృదయమున్ వ్రతోపచార మానసంబులన్। బరఁగు మనుజసత్వ నార్ష భావ మానసంబులన్.

తా॥ పరిమళమును పరిశుద్ధమునుగల దేహమును నిర్మలమై కాంతి గలముఖమును అత్తమామ మొదలైనవారియందు ప్రీతియును గల స్త్రీ దేవసత్వయని, మంచిమనస్సును వ్రతశుశ్రూషలయందు ప్రీతియు మనస్సునందు సంతోషమును గల స్త్రీ మనుజసత్వయని తెలియఁదగినది.

నాగసత్వ యక్షసత్వ లక్షణములు.

మత్త॥ వెడదయూర్పులు నావలింతలు బిమ్మటంబడు చిత్తమున్। గడిఁ దనిద్రయు భ్రాంతియుం గల కాంతయా ఫణిసత్వయౌ। మ్మదమును గోపము పానమున్ రతిబుద్ధి హీనవి[illegible]కమున్। జెడిన లజ్జయు యక్షసత్వకు సిద్ధ

ముల్పరికింపఁగన్. తా॥ నిట్టూర్పులును ఆవలింతలును బెదరుచున్న హృదయమును అతి నిద్రయు మోహమును గలస్త్రీ నాగసత్త్వయని; ఎప్పుడును కోపమును మద్యపానమును రతిప్రీతియు అల్పబుద్ధియు సిగ్గ లేమియుఁ గల స్త్రీ యక్షసత్త్వయని యెఱుఁగవలయు.

గంధర్వ సత్త్వ లక్షణము.

మ॥ గర్వముంగలహంబు నొల్లదు కాంతిగల్గిన దేహమున్ । సర్వ విద్యలు నృత్యవాద్య విశారదత్వము సౌరభా । ఖర్వధూపములందుఁ బ్రీతియుఁ గల్గియొప్పెడు కాంతగం। ధర్వసత్త్వయగున్విటుల్రతితత్త్వముం బరికించినన్. తా॥ కోపము జగడము లేకయుండుటయు, లావణ్యము గలశరీరమును, సకలవిద్యలును నాట్యవాద్యములయందు ప్రౌఢిమయు సువాసనగల ధూపములందు ఆసయు గల స్త్రీని గంధర్వ సత్త్వయని రతిభావ మెఱిఁగిన విటులు తెలియుదురు.

పిశాచ వాయస వానర సత్త్వ లక్షణములు.

మత్త॥ మానవిహీనమనుష్ణశరీరము మద్యఫలానుభవ ప్రియమున్। మానినికొప్పు పిశాచకసత్త్వకు మానుగ వాయససత్త్వకుఁ దో। డైనఫలాశనముం జలదృష్టియు నాత్మభవంబగు చంచలమున్ । వానర సత్త్వకు దంత నఖక్షతవాదన దృక్చలనాదికముల్.

గార్దభ కూర్మ పర్యటన సత్త్వ లక్షణములు.

మత్త॥ విటుఁగుదియించుటవిప్రియభావలవేగము గార్దభసత్త్వకునా। కటికుచయుగ్మము దీర్ఘశరీరము క్రౌర్యపుదృష్టి యుదగ్రపులం। పటుమును గూర్మపుసత్త్వకుఁ జొప్పడుఁ బ్రాజ్ఞులెఱుంగుఁడు జాతియు ప। ర్యటనము సత్త్వము ప్రాకృతభావము వాచ్యమతంబిది చిత్తములన్.
※ దేశముల్ = దేశమును. మధ్యమబాహ్లికాది దేశములలోఁ బుట్టిన స్త్రీల అనుభవములు భిన్నభిన్నముగనుండునుగాన అట్టిభేదములను అనుట.

దేశ స్త్రీల లక్షణములు.

సీ॥ ఆచారవతులు మధ్యమదేశవనితలు నఖదంతచుంబనోన్ముఖులు గారు । బాహ్లికావంతి భూభవకామినులుచిత్ర రతిఁగోరుదురు గాఢ రతికిఁ జొరరు । ఆభీరకాంతలు నాలింగనాదిఘాతలఁ గాని నఖదంత ములకుఁ జొరరు। మాళవస్త్రీలు చుంబనములకే గాని నఖదంత ఘాతల సఖులు గారు । మఱియు భగచుంబనము లేక మరులుకొనరు । చంద్రభాగాసరిత్ప్రదేశముల సతులు। వారిచందంబెయగు శరావతిశతద్రు। సింధుసరిదంతరంబుల చెలువలెల్ల.

లాటదేశ స్త్రీ లక్షణములు.

క॥ పరిరంభణమృదుతాడన। గురునఖరాహతులఁ గరఁగు కోమలి యయ్యెన్। సురతమున నాట్యమాడును। సరభసగతిలాటవనిత చంచద్భంగిన్.

ఆంధ్రదేశ స్త్రీ లక్షణము.

క॥ తర మెఱుఁగక యాచారము। మెరమెర వరరతులఁ గోరుమేన్మైత్త్రన యాంధ్రరమణివిభులకువీర్యము। పురికొల్పును తదనుయోనిపుటముల వలనన్.

కోసలోత్తర దేశ స్త్రీల లక్షణములు.

ఆ॥ దూలగలిగియుండుఁ జాలఁగమరునింటఁ। గాఢలోహదండ ఘాతలైన।ద్రవముపుట్టునురమణదాడింపవలెఁ జాలఁ। గోసలోత్తరాది దేశసతుల.

పాటల మహారాష్ట్ర స్త్రీల లక్షణములు.

క॥ రతులఁ జతుష్షష్టికళా। న్వితలయ్యును సిగ్గువిడిచి విటులను గ్రామ్య। ప్రతికూలభావలాడెడి। యతివలుపాటలిక భూమహారాష్ట్రభవల్.

చతుష్షష్టికళ లెవ్వియనిన.

చ॥ తలకొనియోపరిష్టమును దంతనఖక్షతలఘుప్రవేశనం। బులును గళస్వనంబులును బూరుషలీలయుఁ జుంబనంబుఁ గౌఁగిలియును గాఁగ నెన్మిదిటికింగల ద్రొక్కటికెన్మిదేసియై। యలవడు చిత్తజాతకళలర్వది నాలుగులెక్కఁ జూచినన్. తా॥ మన్మథకళలు ఔపరిష్టము, దంతక్షతము, నఖక్షతము, సంప్రవేశనము, గళస్వనము, పురుషలీల, చుంబనము, కౌఁగిలి అని యెనిమిది విధములు. వీనియందు ఒక్కొక్కటికి ఎనిమిదేసి భేదములుగలవు. ఆలెక్కను కళలు అఱువది నాలుగు ఆయ్యెను.

వనదేశ స్త్రీ లక్షణము.

క॥ పరదోషంబులువెదకుచుఁ। బరిహాసము చేయు నాత్మభవదోషం బుల్ ।పరికింపదు వనదేశపు। సరసిజముఖి కఠినరతులజడియక నిలుచున్.

వంగ గౌళ దేశ స్త్రీల లక్షణములు.

చ॥ సురతసుఖంబునందుఁ దమిఁ జూపును మెత్తని మేను గౌఁగిటం। గరఁగును జుంబనప్రియ వికారవిదూరము మారుకేళియ । ల్పరయము వంగరాజ్యభవభామినికిన్ వరగౌళకాంతకున్। సరసులెతింగి వీరలను సమ్మతిఁ బొందుడు రింపుపుట్టఁగన్.

కామరూపజాతి స్త్రీ లక్షణము.

క॥ తనువతిమృదులము రతికిం। దనివిసనదుమట్టినపుడు ద్రవముప్పతిలున్। మనసిజతంత్రరసైకవ। చనకామిని కామరూపజాతిదలంపన్.

ఉత్కళ దేశ స్త్రీ లక్షణము.

చ॥ పరుషనఖప్రహారములఁ బాణితలాంగుళఘట్టనంబులన్। జరణవిఘట్టనంబులను సంతతమన్మథ తంత్రభంగులన్ । స్మరగృహచుంబనంబులఁ బ్రమత్తమదోదక పానలీలలన్। గలిగిసుఖించు నుత్కళపుకామిని రాగవిహీనలజ్జయై. ※ భావచేష్టలున్ = స్వభావలక్షణములును.

సీ॥ నిడుదసన్నపు నల్లయొడలును సంయోగరహితయు శ్లథయను రమణికయ్యె।వలపొగుజ్జనుబొందు వర్ణంబుసంతత రతమును ఘనయను యతివకొనరు। దళసరిపాటునాటులనయురతి పాటవంబును ప్రౌఢభామ కగును। సంతతరతిఘనకాంత బాలకియను భామయుఁ దదృఢభాగ్యకరము। ప్రౌఢశ్లథయును బ్రీతిలభ్యంతరరతి। బాలఘనయును బ్రీతలుబాహ్యరతికి।నీవిధంబులఁ గలసిరమించు టెఱుఁగు। గుణపతాకాదులందుఁ జేర్కొనఁగవలయు. తా॥ నిడివియైసన్నమై నల్లనైనశరీరమును సురత రాహిత్యమును గలయది శ్లథయని, బలుపును పొట్టియు తెల్లని వర్ణమును నిరంతర రతిసుఖమును గలయది ఘనయని, ఆతుపాటులయందు సమర్థతయును రతిచాతుర్యమును గలయది ప్రౌఢయని, యెల్లప్పుడు రతిసుఖమును శుభకరమునుగల యది బాలయని తెలియతగినది. వీరిలో ప్రౌఢ శ్లథలు ఆంతరరతియందిచ్ఛగల వారని బాలఘనలను బాహ్యరతియందిచ్ఛగలవారని తెలిసి రమింప వలయును ఈలక్షణములను గుణపతాకాదులయందుఁ జూడవలయు.

※ ధాతువుల్ = వాత పైత్య శ్లేష్మ ధాతువుల లక్షణమును.

శ్లేష్మప్రకృతి లక్షణము.

ఉ॥ కన్నులు గోల్లపండ్లునతికాంతులు మానవతీలలామయు। భ్యున్నత సఖ్యకోపముఁ బ్రియోక్తులఁ దేఱకతానె తేజిపై। మన్ననఁ జేయు శైత్య

CONT . . . . . . . . . .

హనుమాంసలమౌ స్మరమందిరంబుపై । వన్నియశ్యామ ముత్తమము లైపను శ్లేష్మశరీర దిమ్మహీ. తా ॥ ప్రకాశములైన కన్నులు గోళ్లు పండ్లును, అభిమానమును, మిక్కిలిస్నేహమును, ప్రియునిమాటలచేత కోపమువిడువక తానేవిడిచిపెట్టి కోపములేని దానివలెనే మగనిగొప్ప చేయుటయును, చల్లనై బలిసియున్న భగమును, శ్యామలవర్ణ శరీరమును గల స్త్రీని శ్లేష్మప్రకృతిగా తెలియఁదగినది. ఇదిఉత్తమము.

## పైత్యప్రకృతి లక్షణము.

సీ॥ గౌరవర్ణంబును గఠిన స్తనంబులు గోళ్లును గనుఁగొలుకులును గెంపు। నుష్ణగుహ్యస్వేదమును మేనువాసన కోపప్రసాదముల్ గొంత గొంత। యెండకుగాము మైయొంతయు మెత్తన శిశిరమన్మథకేళిచిత్తగించు। నభిమానవతిమధురాలాపరాజసమధికంబుపక్వబింబాధరోష్ఠ। మతియు నేర్పునుగలుగు సీమంతినులకుఁ। బ్రియము మృదువర్తనమునకుఁ బ్రేమ గలదు। పైత్యదేహంబుగలిగిన పడఁతి జాడ। మధ్యమనిచెప్పె నందీశ మతమునందు॥ తా॥ తెల్లని కాంతియుగట్టి పాలిండ్లును, ఎఱ్ఱనిగోళ్లునుకను గొలుకులును, వెచ్చనిమదజలమును, వాసనగలశరీరమును, కొంచెము కోపమును, కొంచెముదయయును, మృదువైయెండకోర్వనిశరీరమును, శిశిర ఋతువునందు రతిగోరుటయును, అభిమానమును, తియ్యనిమాటలును, మిక్కిలి రాజసగుణమును, దొండపండువంటి పెదవియు, బుద్ధిచాతుర్యమును, స్త్రీలకుప్రియమును, తిన్నని నడవడియును గల స్త్రీని నందికేశ్వరమతమందు పైత్యదేహియనిచెప్పియున్నది. ఇదిమధ్యమము.

## వాతప్రకృతిలక్షణము.

ఉ॥ నల్లనిఛాయ క్రూరవచనంబులు ద్రిమ్మటకత్తె భుక్తియుఀ । మొల్లను కర్కశాంగి కచము ల్బలువంకలు కేళివాక్యముల్ । కొల్లలు గోవుజిహ్వసరిగుల్కెడు గుహ్యము నాభి కన్నులుఀ। గోళ్లును గెంపు వాతమయ కోమలికి న్వనితాధమాత్మకుఀ. ※ ప్రాయముఀ = వయసును—అనఁగా బాల యౌవన ప్రౌఢ లోల అనెడి వయోభేదములను.

## వయో లక్షణములు.

క॥ పదియారు బాలకునుము। ప్పదియగు నేండ్లవ్వానికిని ప్రౌఢకునైదుం। బదియేడులు నటమీఁదటఁ। దుదియేడులులోలకయ్యెఁదోడ్తో వరుసఀ. తా॥ ఒకటిమొదలు ౧౬ సంవత్సరములవయస్సువఱకుబాల, ౧౬ మొదలు ౩౦ వఱకు యౌవన, ౩౦ మొదలు ౫౦ వఱకు ప్రౌఢ, ౫౦ మొదలు ౧౦౦ వఱకు లోలఅని తెలియఁదగినది.

## బాలా లక్షణము.

ఉ॥ నేరనినేర్పుఁగౌఁగిటికినిండని చన్నులుసిగ్గుబాటునం। జేరకచేరు దేహమునజిత్తడిగ్మైనమనోజహర్మ్యముఀ। బీరములేనిపొందికలు ప్రీతివిలాసపుముద్దుమాటలుం। గోరకకోరుచుంబనముఁ గొంచెపుచూపులు ముగ్ధభామకుఀ.

## యౌవన స్త్రీలక్షణము.

చ॥ నెఱిగల గుబ్బచన్నులును నేర్పులుగుల్కెడివాలుచూపులుఀ। దఱిగొను మారుకేళియును దట్టపుగర్వము భూషణంబులుఀ। వెఱవక సేయు సేఁతలును వీడనిగాఁగిలి మోహకోపముఀ। దొఱఁగనియొప్పు లేజెమట తోరపుమాటలు యౌవనాంగికిఀ.

## ప్రౌఢ స్త్రీలక్షణము.

చ॥ కులుకుమెఱుంగుచూపులునుగొండెపుసేఁతలుతియ్యమాటలుఀ। జిలిబిలి పాటలుంగలికి చిత్తము మన్మథబంధభేదముల్। దలకొనుజుంబనంబులును దాటఁజేటవభూషణ వ్రజం। బలుకలుగల్గి పైకొనుచు నాసలఁదేల్తురు ప్రౌఢ భామినుల్. తా ॥ శృంగారములై కాంతిగల చూపులును, కొండెములు చెప్పుటయు, తియ్యనిమాటలును, ముద్దుపాటలును, చంచల హృదయమును, బంధభేదములతోఁగూడిన చుంబనాదులును, చిక్కుపడ్డభూషణములును, అలుకతోపైకొని ఆసచేతరమించుటయును గల స్త్రీ ప్రౌఢయని తెలియఁదగినది.

## లోలా స్త్రీ లక్షణము.

చ॥ సురతపుసౌఖ్యలు న్వెనుకసుద్దులు సొగసు వీడెమందుటల్ । మరుపురివాడు వారుటయు మందవిహారము చుంబనంబులుఀ । విరివిరియైనమేను కళవీడనికూటమి చాలనవ్వులుఀ । దొరలని నిద్రమోము కడుదిట్టతనంబును లోలభామకుఀ.

## బాలాద్యుపచార లక్షణము.

చ॥ ఫలరసవీటికాకుసుమ భక్ష్యవిశేషములందు బాలికఀ। గరిసవినూత్న రత్నమయకర్బురదానములందు యౌవనఀ। లలితగుణానుకూలరతిలక్షణ లీలలఁ బ్రౌఢనిష్టభా । వల నలయించిలోల నెఱజాణలు గూడుదు రింపుపుట్టఁగఀ. తా ॥ పండ్లు తాంబూలము పుష్పములు భక్ష్యములు ఇవి మొదలైన వస్తువులనిచ్చి బాలను, క్రొత్తలైన రత్నపుసొమ్ములు వస్త్రములు మొదలైనవియిచ్చి యౌవనను, మనోవిలాసానుకూల రతులచేత ప్రౌఢను, ప్రియమైన మాటలచేతలోలను, సంతోషపెట్టి జాణలైన పురుషులు రమింతురు.

※ గుణముఀ = సత్వగుణమును రజోగుణమును తమోగుణమును. తద్దశయుఀ=దానిఅవస్థను. దశావస్థలలక్షణము.

క॥ చూచుటదలఁచుట గోరుట । గాచుటగృశమౌట రుచులఁగానమిసిగ్గుఀ। ద్రోచుట నడచుట మూర్ఛా। ప్రాచుర్యము మరణమనఁగఁ బదియునవస్థల్. తా॥చూచుట తలఁచుట కోరుట కాచుట చిక్కిపోవుట అరుచిపుట్టుట సిగ్గువిడుచుట నడచుట మూర్ఛిల్లుట ప్రాణముపోవుట ఇవి దశావస్థలు వీనినివరుసగా నెఱుఁగవలయు.

సీ॥ ఒంటిమోహమునఁగన్గొంటచక్షుప్రీతి పలుమాఱునదిదలఁపంగఁజింత। యుడుగనికోర్కిచేనుండుటసంకల్ప మొగిగుణస్తుతినిద్రయుడిగిపోగడ। విరహతాపంబుచే వేఁగిడయ్యుటకార్శ్య మరుచియేమిటిమీఁద నాసలేమి। యెన్నియూడెడువారినెఱుఁగమి నిర్లజ్జగమనంబు తనయిల్లుకదలిచనుట । వలపుతలకెక్కి మదిదనవశముగాక॥ పరవశత్వముచే డిల్లపడుటమూర్ఛ । పొందులేకనుప్రాణంబు పోవుననుట । మృతియునయ్యె దశావస్థగతులచొప్పు. తా ॥ చూచుట అనఁగా స్త్రీపురుషులు ఒంటరిపాటున పరస్పర మోహములచేత కనుఁగొనుట, తలఁచుట అనఁగా ఆచూచినపిమ్మట మాటిమాటికిని పరస్పరమును సాంగత్యము చేయవలెననికోరుట, కాచుట అనఁగా నిద్రలేక పరస్పరమును రాకలకుకనిపెట్టుట, చిక్కిపోవుట అనఁగా విరహముచేత డస్సిపోవుట, అరుచిపుట్టుట అనఁగాఆశలులేవనిపరస్పరము అనుకొనుట, సిగ్గువిడుచుటఅనఁగా తమ్ము నిందించువారిని పరస్పరమును గుర్తెఱుఁగకుండుట, నడచుట అనఁగా ఏమితోచక పరస్పరమును వెఱ్ఱియెత్తినట్లు తిరుగుట, మూర్ఛిల్లుటఅనఁగా వలపుతలకెక్కిపరస్పరమునుపరవశముచేతడిల్లపడుట, ప్రాణముపోవుట అనఁగా రతిసంభవింపని హేతువుచేత పరస్పరమును చచ్చుట.

సీ॥ మొదలియవస్థందు మోహనాకారంబుఁ జూడంగఁ జింతింపుచుండుటయును । రెంటవగపుపుట్టు రేయునుబగలును మాటనెట్టా

CONT. . . . . . . . .

ప్పులు మెసనేయుండు। నాలుగింటనునింతి నడిరేయి చింతించు నేనింట లజ్జచే నెఱుఁగకుండు। నాఱింటనన్నంబునరుచియనైయుండుస ప్తమంబునజ్వరముచాలవచ్చు। నష్టమంబునాలు కటుతొట్రుపడియుండుఁ। దొమ్మిదింటనుసురు తొలఁకుచుండుఁ। బదిట నుసురుపోవుఁబతికైన సతికైన । మరునిచేతగాదె నరులబ్రతుకు. తా॥ మొదటి అవస్థయందు పరస్పరమును చక్కఁదనము చూడవలెనని బుద్ధి పుట్టును, రెండవ అవస్థ యందు పరస్పరము రాత్రి పగళ్లయందు దుఃఖము పుట్టును, మూడవ అవస్థయందు పరస్పరమును నిట్టూర్పులుపుట్టును, నాలుగవఅవస్థయందుపరస్పరమును నిశివేళనుచింతలుపుట్టును, అయిదవఅవస్థయందు పరస్పరమును సిగ్గువిడుతురు, ఆఱవ అవస్థయందు పరస్పరమును అన్నముమీఁద అరుచిపుట్టును, ఏడవఅవస్థయందు పరస్పరమునుజ్వరములువచ్చును, ఎనిమిదవ అవస్థయందుపరస్పరమును నాలుకలుతొట్రుపడి యుండును, తొమ్మిదవ అవస్థయందు పరస్పరమును ప్రాణములు చలించును, పదియవ అవస్థయందు ప్రాణములు పోవునుకాఁబట్టి స్త్రీపురుషులబ్రతుకు మన్మథాధీనముగానుండును.

※ హృదయంబున్=మనసును. చూడ్కియున్ = చూపును—చూచునట్టిరీతినను౯. ప్రీతి విశేషమున్=విశేషించి ప్రీతికలిగి యుండుటను. అనఁగా ప్రీతి అభ్యాస యోగమని, అభిమానయోగమని, సంప్రత్యయోగమని, వైషయికమని, స్వభావ సాత్వికమని అయిదువిధములు.

అభ్యాసయోగలక్షణము

క॥ వేఁటల శిల్పక్రీడలఁ। దోఁటల వీణాస్వనాది తూర్యంబులచే। మాటలఁజదువులఁగూర్ములు। నాటిననభ్యాసయోగ నామంబయ్యెన్.

తా॥ వేఁటలాడుటచేత, చిత్తర్వులు వ్రాయుటచేత, వనవిహారములచేత, వీణాధ్వని మొదలైన వాద్యవిశేషములచేత, మాటలచేత, చదువులచేత పుట్టినప్రీతి అభ్యాసయోగమని తెలియఁదగినది.

అభిమానజలక్షణము.

క॥ మానవికారంబుననభి। మానజమగు కూర్మియొప్పు మసలక చేయున్ । మానినులకు నాలింగన । పానాధర చుంబనాది భావస్థితులన్. తా॥ ఆలింగనము మధుపానము అధరపానము మొదలైన మానవికార భావస్థితులచేత పుట్టినప్రీతి అభిమానయోగమగును.

సంప్రత్యయోగలక్షణము.

తే॥ వయసుగుణమునురూపంబు వల్లభులకుఁ। గాంతలకునాక చందమైకానఁబడఁగఁ। బ్రభవమొందినకూర్మి సంప్రత్యయోగ। మను చునార్యులుచెప్పుదురభిమతముగ. తా॥ స్త్రీపురుషులకు ఏండ్లును యౌవనమును, రూపమును, సమానమై కనఁబడినందున పుట్టినప్రీతి సంప్రత్యయోగమని పెద్దలచేత చెప్పఁబడినది.

వైషయిక లక్షణము.

క॥ ఏయేప్రయోజనంబుల । నాయకులకు వనితలకును నాటును గూర్మిల్। పాయకవైషయికంబని। చేయుదురభిధానమిది ప్రసిద్ధముగాఁగన్. తా॥ స్త్రీపురుషులకు ఏయేకార్యములవల్లనైనను పుట్టిన ప్రీతి వైషయికమను పేరు గలదగును.

స్వభావసాత్వికలక్షణము.

క॥ జాతిప్రమాణ గుణములు। ధాతువులును సమములైనఁ దరుణికిఁబతికిన్। ప్రీతిజనించినదిప్ర। ఖ్యాతంబు స్వభావసాత్వికంబన నొప్పున్. తా॥ జాతులును, గుహ్య ప్రమాణములును, గుణములును, ధాతువులును, సమములై స్త్రీపురుషులకున్నందున పుట్టినప్రీతి స్వభావసాత్వికంబని తెలియఁదగినది.

※ తెలిసి = తెలిసికొన్న వాఁడై. తొయ్యలిన్=ఆఁడుదానిని—కుబ్జను. పెక్కువిధంబులన్=అనేకవిధములచేత. వధూహృదయాపహారియై= ఆయాఁడుదాని మనసును అపహరించువాఁడై — ఆయాఁడుదానికి తనయందుమక్కువ పుట్టునట్లుచేయువాఁడై యనుట. మనోజాతసుఖంబులన్=మన్మథ క్రీడలచేత. తనిపెన్=తృప్తిపొందించెను.

తా॥ శ్రీకృష్ణమూర్తి కుబ్జయొక్క జాతిని, కాలమును, కళను, సత్వమును, దేశమును, భావ చేష్టలను, ధాతువును, ప్రాయమును, గుణమును, దశను, మనసును, చూపులను, ప్రీతిని విశేషముగా తెలిసికొని సర్వవిధములచేతను దానిమనసు కరఁగించి రమించెనని తాత్పర్యము.